శ్రీరస్తు శుభమస్తు



# సాయి సచ్చరిత్ర

**(ఆదివారం పారాయణ)**

**ద్విపద పాఠ్యము :**

**రచన :**

**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**
M.Tech



## నాల్గవ అధ్యాయము
## శ్రీ సాయీా శరణ స్తోత్రము

భృత్యకామగవీం సేవే భక్తౌఘామృత మాశ్రయే
సేవకామరతరుం వందే సాయినాథం గురుం పరం
సిద్ధ ప్రపంచ రవి పుంజ మహానుభావ
లోకోపకార మహిమాకర దివ్యభావ
దీనప్రభోధనిధి సత్కరుణా ప్రభావ
కస్త్వాం వినా! త్రిభువనేశ్వర! రక్షకోమే
నిత్య జాగృత్సమాధిస్థం నిరతానంద వర్ధనం
సత్యదీప మహాబోధం సాయినాథ గురుంభజే

(సాయి శ్రీ భువనగిరి కోదండపాణి
శర్మణా విరచితం)



## నైవేద్యం పెట్టక నీవేతింటే పాపం

ఒంటిగా తినరాదు ఉన్న భోజనము
జంటగా పరులున్న సహచరించుచును

ఆదివారము నాడు అధికమౌ ప్రజలు
కుదిరి సాయిని చూడ గుంపు లౌతారు.

ఒత్తుచు పాదాలనుండు హేమాడు
వత్తురు వేలాది బాబానుజూడ



అటువంటి ఒకరోజు అన్నాడు 'శ్యామ'
ఇటుచూడు హేమాడు ఈ వింతకనుము

**శనగలు అంటెను సఖుడ'చొక్కాకు'**
వినిసాయి ఈ మాట వెక్కిరింపుగను

అన్నారు **"హేమాడ అటుచేయనోపు"**
చిన్నబోయినయట్టి శిష్యుడన్నాడు

**ఏరోజు తినలేదు ఇటునేను సాయి**
**ఈ రీతి నిందించ ఇది న్యాయమేన**

**సాయి అన్నారిట్లు సత్యమేకాని**
**సాయి నీ చెంతనే చక్కగానుండు**

**వానిమరువనేల పాపమ్ముకాదె**
**వానికి అర్పణ పరచవెందులకు**

తలదించుకొనినాడు తన తప్పుతాను
తెలుసుకొనెనతడు దీవించె సాయి

నైవేద్య మిడకుండ నీవే తినినచొ
దేవున్కి ద్రోహము తెలుసుకోవలెను

గీతలో కృష్ణుడు క్రీడికి తెలిపె
ఈ తీరు నేయని ఎరుగరే బుధులు

భగవదర్పణ చేసి వదలుచు ఎపుడు
మిగులు శిష్టాన్నమే మీరు తినవలె

4.5

## మావిశీబాయి మంకు

‘మావిశీబాయిని మన సాయిబాబ
ఏ విధి బ్రోచిరో ఈ గాథ వినుడు

ఆమె సాయిని చేరి అతి భక్తితోటి
తోమసాగెను పొట్టదుడుకుగా ఒత్తి

సాయిప్రేవులు బైట జారు నోయంచు
సాయి భక్తులు చూచి సరికాదు అనిరి

కుపితులై ‘సటకా’ను గుచ్చుకొన్నారు
ఆప శక్యముకాని ఆవేశమంది

4.6

పొట్టలో దిగబడి పోవునట్లుండె
అట్టిసాయిని చూచి అదిరిపోయారు

అట్లు చేయుట చూచి అర్థమేగాక
ఇట్లడిగిరి యంత ఇదియేమి సాయి

కొంతసేపయ్యాక గురుదేవుడట్లె
శాంతించి ఈ రీతి జనులకన్నారు

**ఆ భక్తురాలిని ఆపమేలౌనె**
**ఆ భక్తి ఒరులకు అగునె సాధ్యంబు**

**ఎవరు ఏ తీరున ఎచ్చటనైన**
**పవలురేయని లేక భక్తితో పిలువ**

4.7

**వారితోడుంటాను బాధ తీర్చెదను**
**వారిజాతి మతము వారెవరైన**

సాయినాధునివంటి సజ్జనుండెవరు
సాయిమించెడి వారు జగతిలో కలరె

ఇంకొక్కరోజున ఈ ‘మావిశీ’యె
మంకుతో పోట్లాడె జంకు లేకుండ

‘చించిణీకరు’తోటి ఛీఛీ ఇదేమి
అంచు నాతని సేవ అపహాస్యమాడె

వృద్ధుడాతని చేయి వదనంబుతాక
వృద్ధురాలయ్యును వదలదుపోరు

4.8

ఆతడు క్రుద్ధుడై అరచిపోట్లాడె
ఆ తగవును చూచి అనిరిట్లు సాయి

**తల్లి నీముఖమును తాకెనధరము**
**కల్లోలమేల నీకయ్యంబులేల**

**నీ బిడ్డఆతడు నిను అమ్మఅనుచు**
**నీ బుగ్గ ముద్దాడ నేరంబు అగునె**

**స్త్రీ పురుషుల మధ్య చేకూరునట్టి**
**ఆ పవిత్రంబైన ఆ బంధమొకటె**

**తల్లి ఈ ప్రకృతికి తనయుడె మనిషి**
**ఎల్లప్పుడీ మాట ఎరుగండి మీరు**

4.9

**తనయులై పురుషులు తల్లిగాస్త్రీని**
**మనమునందైననూ మన్నించవలెను**

సాయినాథుని మాట చక్కగా జరుప
ఏ యుగంబైననూ ఇలశాంతి కలుగు

## శిష్యుల చిత్తము శ్రీ సాయికెరుక

కొందరు కొలుతురు గురు సాయి నెపుడు
ఎందునూ చెరగని ఇష్టంబుతోడ

దూకమంటేవారు తొలుదొల్తతామె
దూకుదురగ్నిలో తొలుదొల్తతామె

4.10

అటువంటి విశ్వాసమాసాయినెపుడు
పటుతరంబుగకట్టు భక్తునిన్గాచు

ఒకనాడు ఎవ్వరో ఒసగిరి కాన్క
మేకనొక్కంటిని మిగుల దుర్బలపు

పీరుమహమ్మదున్ పిలిచిరి సాయి
నరుకుము అనవాడు నావల్లకాదు

ముసలి మేకను చంప ముదమేమి సాయి
పసగల మేకను పట్టి తెచ్చెదను

ఆ మాట వినరయ్యె ఆ సాయి అపుడు
శ్యామాను పిలువగ చనెకత్తివెదుక

4.11

'రాధకృష్ణామాయి' రవ్వంత వినదు
వధకు కత్తీయను పాపంబుఅనెను

దీక్షితున్ పిలువగా **'దేవ'నీ ఆజ్ఞ**
**ఈ క్షణంబున కత్తనిటతెత్తుననెను**

చిరునవ్వుతోసాయి చెప్పిరీ రీతి
**ఎరుగవే బ్రాహ్మణా ఇది నీకు తగదు**

ఆతడు తలవంచి ఆ సాయికనెను
**నే తలదాల్తును నీ మాటనొకటె**

**నీవె నాస్ఫురణము నీవె నాస్మృతియు**
**నీవె నా చట్టము నీవె వేదమ్ము**

4.12

**వధియింతు మేకను పలుమాటలేల**
**వధియించుకొందును పనిగ నన్నైన**

**నీ ఆనతొక్కటే నేనెరుంగుదును**
**ఏ అవసరముంది హితవుతో నాకు**

వలదని చెప్పిరి బాబా అతనికి
విలువైన ఈ మాట వినమేలుకలుగు

త్రివిధంపు శిష్యులు దీర్చిగొల్చెదరు
అవని గురువులను ఆనతి వినుచు

గురువుమనంబున కూడుయోచనను
ఎరిగి పాటింతురు ఇల ఉత్తములగు

4.13

గురువు ఆజ్ఞను వినికూర్చేటి ఘనులు
వారలు మధ్యముల్ వసుధ సజ్జనులు

గురువు ఆజ్ఞను విని కొంత పాటించి
తరువాత నంచని తాత్సారమెంతొ

చేయువారలు తాము శిష్యాధములగు
ఆయన ప్రేమకు అర్హులు కారు

యోచించవలెమీరు యుందురెవ్వరితొ
కాచుసాయిగురుండు కలతవద్దయ్య

4.14

# పాదుకా ప్రహసనం

"భాయికృష్ణ" అను భక్తుడొక్కండు
సాయిచేరిన రీతి జతలేని గాధ

అక్కలుకోటలో అమరిన గురుని
చక్కగా పూజించ చనదల్చెనతడు

వాని స్వప్నంబున వచ్చెనాగురుడు
వినిపించెనీకథ వింతగు రీతి

**నెలకొనియుంటిని నేను ప్రస్తుతము**
**తెలియుమా షిరిడిలో దీనులన్గావ**

4.15

**ఇక్కడ రానేల ఇంతశ్రమేల**
**నిక్కము షిర్డిలో నీపనులగును**

షిరిడి చేరిన భక్తశ్రేష్ఠుండు తానె
చరణదాసుండయ్యె సాయిని కొలిచె

నింబవృక్షము క్రింద నెలకొన్నగురుని
అంబుజమ్ములవంటి ఆ పాదములను

చెక్కించి ఆతడు శ్రీ సాయిగోరె
చక్కంగ వాటిని స్థాపనచేయ

ఆ పాదముల క్రింద అతడు చెక్కించె
ఆ పరమ గురుపై అమరశ్లోకమును

4.16

నేడునూ షిరిడిలో నింబ వృక్షంపు
నీడలో చూతురు నిఖిల భక్తులను

## పితళేగారి వింత అనుభవం

వినుడు "హరిశ్చంద్ర పితలే" అనంచు
ఘనుడొకండాసాయికడకొచ్చి వేడె

తన పుత్రుడును మూర్ఛ తగ్గక నవిసె
తన ప్రయత్నాలన్ని తలదాల్చి చేసె

హితులబోధతో సాయినిటువేడవచ్చె
అతని బ్రోచిరి సాయి ఆ వ్యాధితగ్గె

4.17

వెనుదిరిగెడి వేళ పిలిచి దగ్గరకు
తను రెండు రూకలు దయతొనిచ్చారు

**మున్నునేనిచ్చాను మూడు రూకలను**
**నిన్ను దీవించుచు నీకు ఓ పితళె!**

**ఇదె తీసుకోవయ్య ఈ రెంటి తోటి**
**ముదమందెదవు ఋణముక్తుడయ్యెదవు**

ఇల్లు చేరినగాని ఎరుగక నిద్ర
తల్లిని అడిగాడు తన సందియమ్ము

**బాబాను చూచితి ప్రథమమ్ముగాను**
**బాబాయు ఎపుడిచ్చె పైకమ్ము నాకు**

4.18

అతని సందేహాన్ని అమ్మతీర్చింది
అతని బాల్యంబున ఆతని తండ్రి

"అక్కలుకోట" లో అలరు బాబాకు
చక్కగా భక్తుడై చనె వారి చూడ

బాబాయు ఇచ్చిరి భక్తుని చూచి
తా బూని వరముగా దరికిని పిలిచి

మూడు రూపాయలు ముదముగానీయ
కడు శ్రద్ధ దాచాడు గౌరవంబలర

ఎన్నడో జరిగిన ఈ సంగతెల్ల
నిన్న సంఘటనగా నెనరుతో సాయి

4.19

ఏ రీతి తెలిసిరో ఇది నేర్వలేక
వారు చేతులు మోడ్చి బాబాకు మొక్కి

సాయిగా ఆయనే జనులకై మరల
ఈ యిల కొచ్చెను ఇది నేర్చిరెల్ల

దత్తగురుడు పూని ధరజేరుచుండు
ఎత్తుచూ జన్మలన్ ఈ ప్రజన్ గావ

మహిమలన్ చూపినా మనమేలు కొరకె
మహిని జీవులు మంచి మార్గంబు పొంద

4.20

## ఆత్మహత్య మహాపాపం

ఆత్మహత్య యగును అతిఘోర పాప
మాత్మహత్యకు కూడదందురా బుధులు

దేవుండు మన కర్మ దేల్చివ్రాయంగ
నీ'వుసురు'ను ద్రుంప నేరంబు కాదె?

ఈ గాధ తెలుపును ఈ సంగతెల్ల
చేగొని ఆ సాయి చింతనుండెదము

'గోపాలుడ' నువాడు గొప్ప భక్తుండు
ఏ పాపమోగాని ఎరుగడు శాంతి

ప్రతియేడు షిరిడీకి భక్తితోవచ్చు
ఆతని బాధలు ఆలకించియును

4.21

తల ఊపునేగాని దారి చూపించి
సలహాను ఈయరు సాయినాధుండు

క్షీణించు స్థితి చూచి షిరిడీకి చేరి
ప్రాణంబు వీడనై భక్తుండు తలచె

వానియోచనతాను బావిలో దుమికి
తన ఆత్మహత్యతో తనువును వీడ

సాయి చమత్కృతి చక్కగా కనుడు
'నాయకు' అనువాడు నయముగా పిలిచి

'గోపాలుడు' కందించె గొప్ప గ్రంధమ్ము
**ఈ పూట చదువుమా ఇది మేలు చేయు**

4.22

**చదివిన కలుగును సఖుడ సేమంబు**
పదిలంగ ఇచ్చె గోపాలుకు అపుడు

అందులో ఒకగాధ అతనినాకట్టె
పొందుగా చదివెను పుణ్యంబు కలుగ

భరియించలేనట్టి వ్యాధి పాల్పడిన
వరభక్తుడొక్కడు, బావిలో దుమికె

ఆత్మహత్యకు పూను ఆతనినాప
ఆత్మీయుడైతాను ఆతని జేరె

'అక్కలుకోట' లో అలరినయోగి
**చక్కగా బోధించె సత్యమంతటిని**

4.23

నీవు చేసిన కర్మ నిన్ను వీడదయ
బావిలో దూకినా భస్మంబు అయిన

మరు జన్మలోనైన మరువదు నిన్ను
మరల పుట్టగనేల మతిలేని రీతి

కష్టమో నష్టమో గడిపేయుమిచటె
ఇష్టమౌ జన్మని ఏమి నిశ్చయము

ఆ కథ చదివినయంతగోపాలు
చేకూరి జ్ఞానము చేరెబాబాను

పదమంటి ఆతడు ప్రార్థించె గురుని
కుదిరించె జ్ఞానము గురుడైనసాయి

4.24

జ్యోతిషంబును నేర్చి ఉన్నతుండయ్యె
అతి భక్తి పూజించె ఆ సాయినాథు

“అక్కలుకోటలో” ఆ మహాయోగి
ఇక్కడసాయి యై ఇచ్చోట వెలసె

## **హరికానోబా ఆశ్చర్యం!**

‘హరికానొబా’ యను నాతని కథను
ఎరిగింతు సాయికి ఇతడు భక్తుండు

తలపై ‘జరీపేట’ దాల్చెను తొడిగి
విలువైన పాదుకల్, విచ్చేసె షిరిడి

4.25

ఊది ప్రసాదము ఒసగిరి సాయి
అదిగొని భక్తితో అతనొచ్చె వెలికి

కొత్త చెప్పులు లేవు క్రుంగిపోయాడు
చిత్తమేదోలాగు చింతనుండేను

**సాయి కడకు జేర జరిగెనిట్లేల**
ఆయన చింతించె అంతలో జూచె

ఒక చిన్న బాలుడు ఒక కర్ర చివర
తాన్ కట్టి చెప్పుల దగ్గర జేరి

అరచుచు ఎలుగెత్తి ఆ బాలుడనెను
**హరి జరీపేటాను అతనికే ఇత్తు**

4.26

తనపేరు విని హరి దగ్గర జేరి
అనెను ఈ రీతిగ ఆ బాలుతోటి

**ఎవరు ఇచ్చిరి నీకు ఇవియన్ని దెలుపు**
**ఎవరు చెప్పిరి పేరు ఎరిగించు బాబు**

**‘హరికానొబా’ యని ఆ సాయినాకు**
**అరువమనిన విని అరిచినానిట్లు**

**తలపై ‘జరీపేట’ దాల్చుసంగతియు**
**కాలి చెప్పుల గూర్చి కథకూడ వారె**

**ఎరిగించిరని చెప్పి ఇచ్చెనాతనికి**
మరుమాట లేకుండె మన ‘హరి’కపుడు

4.27

సాయినాథుని వేడె సాగిలపడుచు
సాయి నీవే తండ్రి సాయమ్ము మాకు

## **వైద్యుని వింత అనుభవం**

“మామలత్‌దారు” గా మన్నిన ఒకడు
తమ మిత్రులన్ గూడి తరలె షిర్డీకి

వారిలో వైద్యుడౌ వాడొక్కడుండె
ద్వారకామయి యొక్కదారి బోననెను

తురక గురువునాకు తోడు కాదనెను
ఎరిగించె మిత్రుండు ఇది వినుమయ్య

4.28

**నీ నమస్కారాలు నీతోనె ఉంచు**
**నిను కోరరెవ్వరు నీవద్దనుంచు**

**యోగిరాజును చూడు ఒత్తిడేముంది**
**బాగుకలుగు నయ్య బాధేమిలేదు.**

వైద్యుడుయోచించి 'వల్లె' అన్నాడు
వైద్యుని మిత్రులు పయనమయ్యారు

సాయి చేరిన తరి సాష్టాంగ పడగ
ఆయనన్ చూచుచు అనిరి స్నేహితులు

**ఏమయ్యో మిత్రమా** ఇతనిట్లు పలికె
**రామచంద్రుని వోలె రక్షగాతోచె**

4.29

**ఈ సాయి ముస్లిమా ఇది నేతలంచ**
**ఈ సాయి పిలువక ఏను పోబోను**

మూడు రోజుల దాక ముడుచుకొనుండె
కూడె మిత్రుడొకండు గురుని చూదమని

సాయిని చూడగ చనె వైద్యుడంత
సాయిఅన్నారిట్లు **సహచరులార**

**ఈ వైద్యునెవ్వరు ఇట పిల్చినారు**
**ఎవరితో పంతము ఈయనకిట్లు**

పాదాలపై బడి ప్రార్థించె వెజ్జు
**ఓ దయామయ తప్పు యొనరించినాను**

4.30

**కావుమా నన్నీవు** కన్నీరు బెట్టె
ఆ వైద్యుమన్నించి ఆ సాయి బ్రోచె

కలలోన కనిపించి కరుణించెనతని
ఇలవేల్పుగా మారి ఇష్టంబులిచ్చె

**ఆ రూపాయి నా భక్తునికే**

సాయి భక్తుడు 'హాటె' సైన్యంబులోన
ఆయన 'కాప్టెను' అతిసజ్జనుండు

ఒకరోజు 'హాటే'కి యున్న మిత్రుండు
చేకొని షిర్డీకిచేరయోచించ

4.31

ఆయనకొక రూక ఆ'హాటె' ఇచ్చె
సాయి కర్పింపుము సఖుడనీవంచు

షిరిడీకి చేరిన స్నేహితుండపుడు
గురురాజు సాయిని కూడి మ్రొక్కంగ

దీవించిరాసాయి తీసికొన్నాక
ఆ విధేయుడు ఇచ్చు ఆతనిరూక

జేబులో వేశాక చిరునవ్వు నవ్వి
చేబూని 'హాటే' ది చిత్రంగ జూచి

బొటన వ్రేలితొ దాని పూనెనూ గురుడు
ఆటగా ద్రిప్పుచు ఆడించినారు

4.32

**ఇది నీది కాదని ఎరుగుదున్ నేను**
**ఇది నీ హితుని కిమ్ము ఈ మాటచెప్పి**

**శాంతియే మనిషికి చక్కని వరము**
**అంతకన్నను మనిషి ఆశించునేమి**

**ఆనందమున నుండుమని చెప్పుమయ్య**
**జనులు పొందగజాలు స్వర్గమే అదియు**

**ఈ రూక ఆతని ఇంటిలో నుండ**
**ఆరోగ్యమును భాగ్యమాతనికిచ్చు**

షిరిడీని వీడిన స్నేహితుండపుడు
చేరి 'హాటే' కిచ్చె చెప్పియాకథను

4.33

తన జన్మ అయ్యెను ధన్యంబనంచు
అనుకొని 'హాటే' యు ఆనందమంది

## మనం గుర్తించలేని మాయ

మన చెంతనేవన్నమహిమాన్వితుడిని
కనలేము ఇదెవింత కదసాయి మాయ

'దహను' లో మామలత్‌దారైన 'దేవు'
అహరహరంపూజించు ఆ సాయిభక్తి

ఆతని తల్లియు ఆ సాయిగొలుచు
సుతుగోరె సాయిని చూచుటేగాక

4.34

'దేవు' ఉద్యాపనన్ దీర్చు వేళందు
దేవుడా సాయికి తినిపించదలచె

వ్రాయ 'జోగు' కతండు బాబాకు జెప్పె
సాయి నవ్వుచు బల్కె **సరియె ఆతండు**

**నన్ను గుర్తించిన నావాడెయౌను**
**ఎన్నడు వీడను ఇదియె నా ఆన**

'జోగు' అట్లె వ్రాసె శుభమైన వార్త
ఆ గురు జూడగ ఆతండు వేచె

ఇంతలో ఒకరోజు ఈ 'దేవు' గారి
చెంతకు 'బెంగాలు' చిన్నవాడొకడు

4.35

చందాకు వచ్చాడు సవినయంగానె
చందాకు తర్వాత జతకూడుమనెను

అంత ఉద్యాపన అవసరంబయ్యె
చింతనొందెను 'దేవు' చేయుటగాక

బెంగాలి తా వచ్చె వెదుకు తీగవలె
చెంగట మిత్రులు చేరిరిరువురు

అన్నదే తడవుగా ఆ ముప్వురచట
తిన్నారు తృప్తిగా దీవించినారు

బాధతో ఆ "దేవు" వ్రాసె "జోగు" కును
కథ చెప్పసాయియు కమ్మగానవ్వి

4.36

**అన్నమాటను నేను ఆచరించెదను**
**మిన్ను కూలినగాని మిత్రమా నిజము**

**సాక్షులున్నారయ్య చక్కగా నాకు**
**లక్షణంబుగ ఇర్వురౌ 'వంగ' జనులు**

**నన్ను పోల్చదు 'దేవు' నాదేమి తప్పు**
అన్నమాటను 'జోగు' అట్లె వ్రాశారు

అది చూచి 'దేవు' కు అర్థమయ్యింది
మది నిండి పోయింది మన్నింపుకోరి

చందాకు వచ్చిన సాయినిగాక
విందుకొచ్చిన సాయి విభునైనగాని

4.37

వాని గుర్తించుట వలను కాదంచు
గొనకొని పూజించె గురుదేవు భక్తి

మాటతప్పదు సాయిమాయ కమ్ముటచె
ఆటగా చూతుము అదెవింత నిజము

## సాఠె జాలిగాధ

"హరి వినాయకుసాఠె" అతి బీదవాడు
షిరిడి చేరుచు సాయి శిష్యుడై కొలిచె

గురుదత్త దేవుని గొప్ప చరితను
పారాయణన్ జేయ సాగె నతండు

4.38

మరునాడు కలలోన మహిమాన్వితుండు
గురుసాయి ఆ గాధ గొనకొని తనకు

చదివి చెప్పినయట్లు స్వప్నంబు వచ్చె
అదియంత వివరించమన చెప్పె సాయి

**ఇంకొక్క వారము ఈ రీతి చదువ**
**సంకోచమే లేక సమకూడు సుఖము**

పదమంటి ఆ సాఠె భక్తితో వీడె
ఇది చూచి "హేమాడు" ఇవ్విధి తలచె

**ఏడేళ్ళుగా సాయి నిటుకొల్చుచుండ**
**చూడడే ఈ సాయి సాక్షినా నేను**

4.39

**ఏడురోజులలోనె ఇతనిని బ్రోచె**
**కూడునేమి ఫలంబు గురువిట్లుజేయ**

మదినేలుసాయికా మాటతోపగెనె
వేదన తీర్చనై వినిపించినారు

**"శ్యామా" కడకుబొమ్ము శాంతినొందెదవు**
"హేమాడు" అటులనే హితవు విన్నాడు

'శ్యామా' ఇతని చూచి **చదువు, జ్ఞానంబు**
**ఏమాత్రమూలేదు ఏమి చెప్పెదను**

**అయినను నీమాట ఆజ్ఞగానెంచి**
**సాయి చెప్పిన మాట సఖుడ!**

4.40

వినుము "రాధాబాయి" విచ్చేసి షిరిడి
వినదు సాయిని గూడ వింతగా గోరె

ఉపదేశమేదైన యొనరించు సాయి
నేపోను షిరిడీని నే వీడనయ్య

మూడురోజులు తిండి ముట్టనేలేదు
అడుగంటిపోయెను ఆమె శక్తంత

ఆమె పట్టును చూచి అనిరి సాయిట్లు
ఏమి చెప్పెదనమ్మ ఈవు ముసలివి

కూడి పన్నెండేళ్ళు కొలిచితి గురుని
నుడువలేదొకమాట నోరు విప్పుచును

4.41

తెలుసుకొంటిని నేను దివ్యబోధనము
కలియగా చూపులు కనులతోనేను

భావమే జ్ఞానమై భాసిల్లునచట
ఏవిధితెలుపను ఇది సాధ్యపడునె

పసిపాప ఏరీతి పాలుత్రాగేను
పసిగట్టు నింటిని పశువులు ఎట్లు

తాబేటి కూనలు తల్లినేర్పకనె
ఏ బాధలేకనే ఈదుట నేర్చు

సర్వేశ్వరుడు ఇచ్చు జ్ఞానమ్ము మనకు
సర్వోత్తముని కంటె జ్ఞాని ఎవ్వండు

4.42

అయిననూ చెప్పెద ఆలకించుమిది
సాయి మాటగ దాల్చి చక్కగా నీవు

సాబూరిలేకుండ సాధించలేము
చేబూని జ్ఞానము చెప్పేది నిజము

తొందరపాటుతో తొలగును శాంతి
ఎందునూ దు:ఖమే ఇక సుఖంబేది

శ్రద్ధ ఉండాలమ్మ చక్కగా గురుడు
శ్రద్ధగా బోధించు సారంబు వినుచు

జ్ఞానంబు నేర్వాలి, 'సాధన' చేత
జ్ఞానమ్ము పెంచాలి సర్వోత్తమముగ

4.43

ఏ జన్మకెంతయో ఇది మించి కాదు
ఈ జన్మకింతని ఎరుగుము తృప్తి

ఎంత నేర్చినగాని ఏమిలాభంబు
శాంతి సౌఖ్యములేక సాధించరేది

గురుముఖంబందున కూర్చుండ, వారె
ఎరిగింతురోయమ్మ ఇచ్ఛతోపూని

పదమంటి కన్నీటి వానలో ఆమె
వదిలింది షిరిడీని బడయగా శాంతి

4.44

## శ్యామా జ్ఞానోదయం

‘శ్యామా’ అటుల జెప్పు సంగతి వినగ
‘హేమాడు’కతనిపై ఇమిడె గౌరవము

తనసాటి కాడని తలచెనిందనుక
తనను మించిన జ్ఞాని ధన్యుడంచెరిగె

ఆయెను మద్యాహ్న హారతివేళ
సాయిభక్తులు కూడి జరిపిరి పూజ

గుమిగూడినారంత గుంపుగాజేరి
శ్యామానుచూస్తివా అతడేమి చెప్పె

4.45

సుమనోహరంబుగా చూపె ప్రశ్నించ
ఆ మాయ చూచిన అశ్రువుల్ రాలె

బాబాకు వినిపించు భక్తుని మాట
తాబూని భక్తుడు తనువినున్ సాయి

సాయివాగ్దానంబు చక్కగా వినుడు
సాయి వీడడు తోడు శరణు నీవన్న

‘హేమాడు’ ఆపైన ఎరుగడన్యంబు
అమలమౌ  నమ్మికన్ ఆ సాయిగొలిచె

4.46

## సాయీ వినవా నామొర

పరనింద చేయుట వలదను సాయి
నిరసించి ఇట్లనున్ నింద నీచంబు

అంటిన మలినంబు అది శుభ్రమౌను
వెంటనే ఏదొక విధమున కడుగ

పరనిందచే అంటు పాపంబు మైల
తరుగదూ పోదయ్య తధ్యమీ మాట

పరనింద ఒరులను బాధించగలదు
పరులమైలను నాకు పద్ధతౌనదియె

4.47

పందినొక్కటిజూపి బాబ చెప్పారు
మందలించిరి యిట్లుమృదువుగా నొకని

అదితిను రుచిగాను అందరిమైల
అదె విందుగా దల్చు అది పందిగనుక

తప్పులెన్నెడివారు తముజేయునట్టి
తప్పులు ఎరుగరు తధ్యమీ మాట

ఆపైన ఆతడు అటుజేయలేదు
చేపట్టె సన్మార్గచింతను తాను

**నాల్గవ అధ్యాయము**

**శ్రీసాయినాథార్పణమస్తు**

**ఓం నమో భగవతే సాయినాథాయ**

❉ ❉ ❉

4.48